# ఆదిలాబాద్ వార్త

అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

శనివారం 19 ఆగష్టు 2023 8 పేజీలు


## కారుణ్య నియామకాల కొరకు ధృవపత్రాల పరిశీలన



2 లో..

**జిల్లా కలెక్టర్ బదావత్**

నస్పూర్, ప్రభాతవార్త

ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో వివిధ శాఖలలో కారుణ్య నియామకాల క్రింద అర్హత గల అభ్యర్థుల సంబంధిత ధృవపత్రాలు పరిశీలించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు.



## పేదల అభ్యున్నతికి కృషి చేసిన సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్

● జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు



8లో...

కుమ్రం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి , ప్రభాతవార్త :

భారతదేశ చరిత్రలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి, అభివృద్ధి కొరకు జమిందారులు, జాగీర్దార్లకు వ్యతిరేకంగా వీరోచిత పోరాటం చేసి ప్రజల గుండల్లో చిరస్మరణీయుడిగా నిలిచిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంల ఏర్పాటు చేసిన శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణు, ఆసిఫాబాద్ జడ్పిటిసి అరిగెల నాగేశ్వర్‌రావు, గౌడ సంఘం నాయకులు, బీసి సంఘం నాయకులతోహాజరై పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా ఘనంగా నివాళులర్పించారు.



వివరాలు 2 లో..

## చిత్రం భళారే విచిత్రం

ప్రతి దృశ్యం ఓ జ్ఞాపకం, ఓ కథ, ఓ అనుభూతి



క్లిక్..క్లిక్.. నేడు ప్రపంచ ఛాయాచిత్ర దినోత్సవం

నస్పూర్, ప్రభాతవార్త

జీవితంలో అత్యంత సంతోషకరమైన క్షణాలు, గత స్మృతులను నెమరు వేసుకోవడం కేవలం ఫోటోలతోనే సాధ్యం. ఎన్నో భావాలు ఒక్క చిత్రంలో తెలిపే గొప్పతనం ఫోటోగ్రఫీకి ఉంది. ఈ ఆధునిక కాలంలో మానవ జీవితంలో ఫోటోగ్రఫీకి విడదీయలేని బంధం ఉంది. వెయ్యి మాటలు చెప్పలేని భావాన్ని ఒక్క ఫోటో చెబుతుంది. వర్తమాన అంశాలను భవిష్యత్ తరాలకు అందిస్తుంది. మధుర జ్ఞాపకాలు తరతరాలకి భద్రపరుస్తుంది. పండుగలు, పెళ్లిళ్లు, వేడుకలు, విహారాలు, విషాదాలు, ప్రత్యేక సందర్భాలు వీటన్నింటికీ ఫోటో ప్రత్యక్ష సాక్ష్యంగా ఉంటుంది. చిన్నప్పటి నుంచి దిగిన ఫోటోలు, అందమైన దృశ్యాల వెనుక ఓ జ్ఞాపకం, ఓ కథ, ఓ అనుభూతి ఉంటుంది. అలనాటి జ్ఞాపకాల్ని మళ్ళీ మళ్ళీ ...

## గృహలక్ష్మీ పథకం లబ్దిదారుల ఎంపిక త్వరగా పూర్తి చేస్తాం

2లో...



-జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

నస్పూర్, ప్రభాతవార్త

సొంత ఇంటి స్థలం కలిగి ఉండి ఇల్లు నిర్మించుకునే స్థోమత లేని వారికి ప్రభుత్వం సువర్ణ అవకాశం కల్పిస్తూ గృహలక్ష్మీ పథకాన్ని ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సముదాయంలో గల జిల్లా కలెక్టర్ చాంబర్‌లో ఏర్పాటు చేసిన పాత్రకేయుల సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో గృహలక్ష్మీ పథకం కొరకు దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 10వ తేదీ వరకు అవకాశం జరిగిందని, ఇందులో భాగంగా 50వేల 501 దరఖాస్తులు....

## సీపీఎఫ్ సంస్థ సేవలు అభినందనీయం

• ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి చాహత్ భాజ్‌పాయ్



2లో...

ఉట్నూర్, ప్రభాతవార్త:

సీపీఎస్ సంస్థ సేవలు అభినందనీయమని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి చాహత్ బాజ్ పాయ్ అన్నారు. శుక్రవారం ఉట్నూర్ కేబీ కాంప్లెక్స్‌లోని సమావేశ హాలులో సీపీఎఫ్ సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన పనులపై ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. ముందుగా కార్యక్రమంలో పాల్గొన్న ప్రాజెక్టు అధికారికి ఆదివాసీ మహిళ రైతులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు.

# చిత్రం భళారే విచిత్రం

నస్పూర్, ప్రభాతవార్త

**మొదటి పేజీ తరువాయి :** తనివితీరా వీక్షించుకునే అవకాశాన్ని ఇచ్చే తీపిగురుతులు ఫోటోలు మాత్రమే. అందుకనే నేటి మానవ దైనందిన జీవితంలో ఫోటోగ్రఫీ ఒక భాగంగా మారింది. అందమైన దృశ్యాలు అరుదుగా కనిపి స్తుంటాయి. వెంటనే ఫోటో తీయాలనిపిస్తుంది. వాటిని కెమెరాలో క్యాప్చర్ చేయడం ద్వారా అవి శాశ్వతంగా భద్రపరచబడతాయి. అలాంటి దృశ్యాల్ని తీసినప్పుడు కలిగే ఆనందం అంతా ఇంతా కాదు. అలాంటి అరుదైన దృశ్యాల కోసం కూడా వైల్డ్‌లైఫ్ ఫోటోగ్రాఫర్లు కొన్ని నెలల పాటు అడవుల్లో ఉంటారు. ఒక్క ఫోటో కోసం కూడా నెలల తరబడి ఎదురుచూసే వాళ్ల ప్రపంచంలో ఉన్నారంటే అతిశయోక్తి కాదు. అదే ఫోటోగ్రఫీకి ఉన్న మహాత్యం. వీడియోటెక్నాలజీ ఎంతలా అభివృద్ధి చెందిన, ఫోటోలకు ఉండే క్రేజ్ మాత్రం తగ్గలేదు. ఫోటోగ్రఫీ మీడియాలో అత్యంత శక్తివంతమైనది. ఫోటోగ్రఫీ చదువు రాని వారికి కూడా అర్థమవుతుంది. ఫోటోగ్రఫీ చదవకుండానే చదివించే భాషగా చెప్పుకోవచ్చు.





**-ఫోటోగ్రఫీ చరిత్ర...**

ఫోటోగ్రఫీ అనేది గ్రీకు పదం. ఫోటో అంటే కాంతి, గ్రాఫీ అంటే తీసుకోవడం అని అర్థం. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని మొదటిసారి 19 ఆగస్టు 1910న జరుపుకున్నారు. ఫోటోగ్రఫీ దినోత్సవం లూయిస్ జాక్వేస్ మండే డాగురే అనే శాస్త్రవేత్త ఆవిష్కరణల నుండి ఉద్భవించింది. లూయిస్ జాక్వేస్ మండే మొదట గాజు పలకలపై కొన్ని రసాయనాలను పోసి, ఛాయా చిత్రాన్ని రూపొందించారు. ఫ్రెంచ్ దేశానికి చెందిన లూయిస్ జాక్వేస్ మండే డాగురే, జోసెఫ్ నైస్‌ఫోర్ నీప్స్ అభివృద్ధి చేసిన ఫోటోగ్రఫీ ప్రక్రియల గురించి 1839 జనవరి 9న ఫ్రెంచ్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ డాగ్యూరే టైప్ ప్రాసెస్‌ను అధికారికంగా ప్రకటించింది. తర్వాత కొద్ది నెలలకు 1839 ఆగస్టు 19న ఫ్రాన్స్ ప్రభుత్వం ఫోటోగ్రఫీపై పెటెంట్ హక్కులను కొనుగోలు చేసి దానిని ప్రపంచానికి ఉచిత బహుమతి అందించింది. అందుకే ఏటా ఆగస్టు 19ని ప్రపంచ ఛాయాచిత్ర దినోత్సవంగా జరుపుతున్నారు.

**-భారతదేశంలో ఫోటోగ్రఫీ...**

ఇండియా ఇంటర్నేషనల్ ఫోటోగ్రఫిక్ కౌన్సిల్ 1991 నుంచి దేశంలో ప్రతియేటా ఆగస్టు 19న ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని నిర్వహించడం ప్రారంభించింది. మనదేశంలో 1840లోనే ఫోటోగ్రఫీకి సంబంధించిన ఆనవాళ్లు ఉన్నాయి. మొట్ట మొదటిగా కలకత్తాలో కేలోటైపు మొదటి ఫోటోగ్రఫీ స్టూడియో స్థాపించారు. ఇదే భారత దేశంలో మొట్టమొదటి స్టూడియో. ఈ స్టూడియో ఇప్పటికే కలకత్తా చౌరంగి రోడ్డులో ఉంది. 1854లో ఫోటోగ్రఫీ సొసైటి ఆఫ్ బాంబే స్థాపించబడింది. మనదేశంలో ఇది మొట్టమొదటి ఫోటో క్లబ్. తదుపరి ఇది ఫోటోగ్రఫీ సొసైటీ ఆఫ్ ఇండియాగా మార్పు చెందింది. అప్పట్లో కేవలం బ్రిటీష్ పాలకులు, జమిందారులకు మాత్రమే దీన్ని ఉపయోగించేవారు. 1977 నుంచి భారత దేశంలో సామాన్యులకు ఫోటగ్రఫీ అందుబాటులోకి వచ్చింది. మన దేశంలో తొలిసారిగా లాలా దీన్ దయాళ్ ఫోటోగ్రఫీకి శ్రీకారం చుట్టారు.

**-ఫోటోగ్రఫీ కోర్సులు...**

జేఎన్‌టీయూలో బ్యాచ్‌లర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్, ఉస్మా నియా యూనివర్సిటీ పరిధిలోని వెంకటేశ్వర ఫైన్ ఆర్ట్స్ కళాశాల, లకోటియా ఫ్యాషన్ ఇన్‌స్టిట్యూట్‌లలో ఫోటోగ్రఫీలో శిక్షణనిస్తున్నారు. వీటిలోనే కాకుండా పలు ప్రైవేటు శిక్షణ కేంద్రాల్లో కూడా ఫోటోగ్రఫీలో శిక్షణ ఇస్తున్నారు. ఫోటోగ్రఫీ నాలుగేళ్ల కోర్సులో ఎనిమిది సెమిస్టర్లు ఉంటాయి. 30 సీట్లను ప్రవేశ పరీక్ష ద్వారా భర్తీ చేస్తారు. ఫ్యాషన్, పారిశ్రామిక, పర్యాటక, ట్రావెల్, జర్న లిజం సంబంధించి ఫోటో గ్రఫీ, కంప్యూటర్ గ్రాఫిక్స్‌లో కూడా శిక్షణ ఉంటుంది. ఫోటోగ్రఫీలో ఒకప్పుడు పురుషులు మాత్రమే ఉండేవారు. కానీ ప్రస్తుతం పురుషులతో సమానంగా మహిళలు కూడా ఈ రంగంపై మక్కువ కనబరుస్తున్నారు.

**-ప్రస్తుతం సెల్ఫీల హల్‌చల్...**

స్మార్ట్‌ఫోన్‌లు వచ్చాక ఫోటోగ్రఫీ మరీ తేలిక అయింది. బ్లాక్ అండ్ వైట్‌తో మొదలైన ఫోటోల ప్రస్థానం ప్రస్తుతం సెల్ఫీలతో తెగ హల్‌చల్ చేస్తుంది. ప్రపంచంలో సుమారు 80 శాతం మంది ప్రజలు సెల్ఫీలపై తెగ మోజు చూపిస్తున్నారు. మన దేశంలో సెల్ఫీల కోసం ఏవేవో ఫీట్లు చేస్తున్నారు. చాలా మంది సెల్ఫీలను తీసుకుని ఫేస్‌బుక్, వాట్సాప్, ట్విట్టర్ వంటి సోషల్ మీడియాలో పెట్టి అందరి చేత మన్ననలు పొందుతున్నారు. మరి కొందరైతే సెల్ఫీలను తీసుకుని ప్రతి ఫోటోని షేర్ చేస్తున్నారు. ఇంకొందరికైతే సెల్ఫీల పిచ్చి పీక్ స్టేజ్‌కి వెళ్లిపోయింది.



**ఫోటోగ్రఫీ రంగం లేని సమాజం లేదు**

**-పి.సంపత్ కుమార్**

-జాతీయ స్థాయి ఫోటోగ్రఫీ అవార్డు గ్రహీత, తెలంగాణ ఫోటోగ్రఫీ అకాడమీ ఉపాధ్యక్షులు

ఫోటోగ్రఫీ అనేది సజీవ కళ. ఇది చిత్రకళ నుంచి ఆధునికంగా ఉద్భవించిన కళ. చిత్రకారులు కుంచెతో బొమ్మలు గీస్తే ఫోటోగ్రాఫర్లు కాంతితో చిత్రం తీస్తారు. ప్రస్తుత కాలంలో ఫోటోగ్రఫీ అనేది దైనందిన జీవితంలో ఒక భాగం అయింది. వెయ్యి పదాలు చెప్పే భావాన్ని ఒక ఫోటో తెలియజేస్తుంది.చేపడతారు. అందుకే ఫోటోగ్రఫీ రంగానికి కులం, మతం ఉండదు. మారుతున్న



సాంకేతిక ఫోటోగ్రఫీ రంగాన్ని కుదిపేస్తుంది. నైపుణ్యం, సృజనాత్మ కలిగిన ఫోటోగ్రాఫర్లకు మార్కెట్లో మంచి అవకాశాలు, ఆదరణ లభిస్తున్నాయి. కొనవలసి వస్తుంది.

**ఆధునిక సాంకేతికతతో ముందుకు సాగుతున్నాం**

-గంధం ప్రభాకర్, ఫోటోగ్రాఫర్

ఫోటోగ్రఫీ రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతికతను ఎప్పటికప్పుడు నేర్చుకుంటూ ముందుకు సాగుతున్నాం. మంచిర్యాల జిల్లా నస్పూర్ పట్టణంలో గత 23 సంవత్సరాలుగా శిల్పి డిజిటల్ ఫోటో స్టూడియో, వీడియోస్ పేరుతో స్టూడియో నిర్వహిస్తున్నాను. ఫోటోగ్రఫీపై మక్కువతో నాతో పాటు నా బంధువులు చాలా మంది ఇదే వృత్తిలో కొనసాగుతున్నారు. బ్లాక్ అండ్ వైట్ ఫోటోల నుండి ప్రస్తుతం అందుబాటులో ఉన్న డిజిటల్ కెమెరాలు, డ్రోన్ కెమెరాలతో వివాహాది శుభకార్యాలు చిత్రీకరిస్తూ స్వయం ఉపాధి పొందుతున్నాం.

# సీపీఎఫ్ సంస్థ సేవలు అభినందనీయం

**-ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి చాహత్ భాజ్‌పాయ్**

ఉట్నూర్, ప్రభాతవార్త:



**మొదటి పేజీ తరువాయి :** సీపీఎస్ సంస్థ సేవలు అభినందనీయమని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి చాహత్ బాజ్ పాయ్ అన్నారు. శుక్రవారం ఉట్నూర్ కేబీ కాంప్లెక్స్‌లోని సమావేశ హాలులో సీపీఎఫ్ సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన పనులపై ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. ముందుగా కార్యక్రమంలో పాల్గొన్న ప్రాజెక్టు అధికారికి ఆదివాసీ మహిళ రైతులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ ఆదివాసీ రైతుల అభ్యున్నతికి సీపీఎఫ్ సంస్థ వివిధ రకాల ప్రాజెక్టులలో అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. సంస్థ ద్వారా జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు, చేపట్టబోయే పనులను వివరించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ జైవంత్‌రావు, వివిధ శాఖల అధికారులు, సంస్థ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# గృహలక్ష్మీ పథకం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ త్వరగా పూర్తి చేస్తాం

నస్పూర్, ప్రభాతవార్త



**మొదటి పేజీ తరువాయి :**సొంత ఇంటి స్థలం కలిగి ఉండి ఇల్లు నిర్మించుకునే స్థోమత లేని వారికి ప్రభుత్వం సువర్ణ అవకాశం కల్పిస్తూ గృహలక్ష్మీ పథకాన్ని ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సముదాయంలో గల జిల్లా కలెక్టర్ చాంబర్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో గృహలక్ష్మీ పథకం కొరకు దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 10వ తేదీ వరకు అవకాశం జరిగిందని, ఇందులో భాగంగా 50వేల 501 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ చేపట్టి త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గృహలక్ష్మీ పథకం సంబంధించి ప్రభుత్వం నిబంధనల మేరకు పథకం సంబంధిత అభ్యర్థులను పారదర్శకంగా ఎంపిక చేయడం జరుగుతుందని, సొంత ఇంటి స్థలం కలిగి ఉండి ఇల్లు నిర్మించుకొనేందుకు పథకం కింద లబ్ది పొందిన వారికి 3దశలుగా ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. బెస్మెంట్. రూఫ్, నిర్మాణ స్థాయి ప్రకారం ఒక్కొక్క స్థాయిలో 1లక్ష రూపాయల చొప్పున 3దశలుగా నిధులు విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు.

# కారుణ్య నియామకాల కొరకు ధృవపత్రాల పరిశీలన

నస్పూర్, ప్రభాతవార్త



**మొదటి పేజీ తరువాయి** :ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో వివిధ శాఖలలో కారుణ్య నియామకాల క్రింద అర్హత గల అభ్యర్థుల సంబంధిత ధృవపత్రాలు పరిశీలించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమాకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సముదాయంలో చేపట్టిన కారుణనయ నియామకాల అభ్యర్థుల ధృవపత్రాల పరిశీలన ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో చేపట్టిన ఈ కారుణ్య నియామకాల క్రింద పోస్టుల భర్తీలో భాగంగా 43 మంది హాజరు కాగా వారి అర్హత ధృవపత్రాలు పరిశీలించడం జరిగిందని, ఈనెల 22న సమీకృత కలెక్టరేట్ భవనంలో అర్హత గల అభ్యర్థులకు పోస్టింగ్ ఇస్తూ నియామకపు ఉత్తర్వులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పేదల అభ్యున్నతికి కృషి చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

నస్పూర్, ప్రభాతవార్త

నిరుపేదల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సదా స్మరణీయుడని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతి ఉత్సవాల సందర్భంగా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో నస్పూర్‌లో గల సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి వినోద్ కుమార్, ముఖ్య ప్రణాళిక అధికారి జి.సత్యం బి.సి సంఘాల నాయకులతో హాజరై పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా జనగామలో జన్మించిన పాపన్న గౌడ్ బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి, అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా పోరాటాలు చేస్తూ దొరకజన్య వ్యవస్థను రూపుమాపి ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యలను అందించేందుకు పాటు పడ్డారని తెలిపారు. దోపిడికి గురవుతున్న అణగారిన వర్గాలను, చైతన్య పర్చాడని, ఇదే స్ఫూర్తితో పాపన్న గౌడ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వం పాపన్న గౌడ్ జయంతిని అధికారికంగా నిర్వహించి భావితరాలకు చరిత్ర తెలిసేలా కృషి చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. మహాత్ముల జీవిత చరిత్ర నుండి మనం తెలుసుకునేది ఎంతో ఉంటుందని, 373 సంవత్సరాల క్రితం సాధారణ కుటుంబంలో జన్మించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గురించి ఇప్పటికి మనం స్మరించుకోవడం





జరుగుతుందని, ఇందుకు కారణం వారు ఆచరించిన జీవిత విధానమేనని తెలిపారు. కుల, మతాలకు అతీతంగా రాష్ట్ర దేశాభివృద్ధికి అందరూ కలిసి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, నస్పూర్, మున్సిపాలిటీ వైస్‌చైర్మన్లు గాజుల ముఖేష్ గౌడ్, తోట శ్రీనివాస్, గౌడ సంఘం నాయకులు, బీసీ సంఘాల నాయకులు, సంబంధిత అధికారులు, న్యాయవాదులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మాస్టర్‌ప్లాన్ రద్దుచేస్తాం

**- రైతులపై కుట్రపూరితంగానే 220 జీవో అమలు**

**- స్కామ్‌ల మంత్రి, సండే నేత ప్రజలను మోసం చేస్తున్నారు**

**- డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావు విమర్శ**




*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మాస్టర్‌ప్లాన్‌ను రద్దుచేస్తామని డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావు అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతన మాస్టర్‌ప్లాన్‌పై నిర్మల్ మున్సిపాలిటీలో ప్రజలు, రైతుల నుంచి అభ్యంతరాలు స్వీకరించిన ప్రభుత్వం రద్దు చేస్తున్నట్లు ప్రకటించిందని గుర్తుచేశారు. కానీ రాష్ట్ర మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి రైతులపై కుట్రపూరితంగా గత ఏడాది డిసెంబర్ నెలలో 220 జీవో తీసుకొచ్చారని ఆరోపించారు. స్తానిక సోఫీనగర్ ప్రాంతంలో ఇండస్ట్రియల్ జోన్‌లో ఉన్న భూములను మంత్రి తోబుట్టువు కొనుగోలుచేసి ఓ కార్పోరేట్ సంస్థకు విక్రయించారని అన్నారు. అందులో నిర్మాణాలు యధేచ్ఛగా జరుగుతున్న మున్సిపల్ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తొమ్మిది నెలల క్రితం జీవో అమలవుతే ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి కేవలం ఎన్నికల కోసం దీక్షల పేరుతో నాటకం ఆడుతున్నారని విమర్శించారకు. గతంలో అధికార పార్టీలో ఉన్న తాను పార్టీని వదిలి కాంగ్రెస్‌లో చేరాక ప్రజల పక్షాన పోరటం చేస్తుందని తెలిపారు. నిర్మల్ మున్సిపాలిటీలో 42 పారిశుద్య కార్మికుల ఉద్యోగాలు మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ ఈశ్వర్‌లు అమ్ముకుని నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడారని ఆరోపించారు. ఇప్పటివరకు వారికి డబ్బులు తిరిగి చెల్లించలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పాదర్శకంగా ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పారు. దిలావర్‌పూర్, గుండంపల్లి గ్రామాల మద్య ఇథనాల్ ఫ్యాక్టరీ విషయంలో మంత్రి అల్లోల, ప్రతిపక్ష నేత మహేశ్వర్‌రఎడ్డిలు రైతులకు న్యాయం చేసేలా వ్యవహరిస్తుందని అన్నారు. ఫ్యాక్టరీ నిర్మాణానికి భూములను బీజేపీ నేత అనుచరులు కొనుగోలు చేయించారని ఆరోపించారు. పర్యావరణ శాఖ మంత్రిగా ఉన్న ఇంద్రకరణ్‌రెడ్డి ఇథనాల్ ఫ్యాక్టరీకి అనుమతులు ఎలా వచ్చాయో తెలియదని చెప్పడం సిగ్గుచేటని విమర్శించారు. ఫ్యాక్టరీ నిర్మాణం రద్దు చేయాలని రెండు గ్రామాల సర్పంచ్‌లు ఎందుకు గ్రామపంచాయతీ తీర్మాణం చేయడంలేదని ప్రశ్నించారు. అధికార పార్టీ మంత్రి, ప్రతిపక్ష నేత ఇద్దరు కలిసి నిర్మల్ ప్రాంతాన్ని లూటీ చేస్తున్నారని ఆరోపించారు. రాబోవు రోజుల్లో ఇద్దరికి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పిసిసి సభ్యులు సాద సుదర్శన్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ వాజిద్ అహ్మద్‌ఖాన్, మాజీ కౌన్సిలర్ పోడెల్లి గణేష్, నాయకులు ఎంబడి రాకేష్, చిన్ను, రమణరెడ్డి, ఖీసర్, మహమ్మద్ బీన్ చాస్, తదితరులు పాల్గొన్నారు.

## బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అడుగుజాడల్లో నడుద్దాం

*సారంగాపూర్, ప్రభాతవార్త :*



బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అడుగుజాడల్లో నడవాలని సారంగాపూర్ మండల గౌడ సంఘం నాయకులు కోరారు. ఆయన 373వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం సారంగాపూర్ మండల కేంద్రంలోని ఎల్లమ్మగుట్ట వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం మండల గౌడ సంఘం నాయకులు ప్రవీణ్ గౌడ్, చంద్రమోహన్‌గౌడ్, రమేష్‌గౌడ్, నిఖిల్‌గౌడ్, లక్ష్మినారాయణగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రాంచందర్‌గౌడ్‌లు మాట్లాడుతూ నాటి రాజులపై తిరుగుబాటు చేసి బహుజనులకు అండగా నిలబడి పోరాట పటిమతో గెలిచినట్లు పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధన కోసం పనిచేస్తూ ఆశయాలను నెరవేర్చుడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారకు. ఈ కార్యక్రమంలో మండల గౌడ సంఘం నాయకులు హనుమ గౌడ్, రాజేశ్వర్‌గౌడ్, సుధాకర్‌గౌడ్, ఎల్లాగౌడ్, రింకుగౌడ్, సాయగౌడ్, శేఖర్‌గౌడ్, విష్ యు గౌడ్, రాజు రాజేశ్వర్‌గౌడ్, గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 5కె రన్ విజయవంతం చేయండి

**- ముథోల్ తహసిల్దార్ మొహమ్మద్ అతిక్ ఉద్దీన్**

*ముథోల్, ప్రభాతవార్త :*



ముథోల్ మండల కేంద్రంలో నిర్వహించే 5కె రన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ముథోల్ తహసిల్దార్ మొహమ్మద్ అథిక్ ఉద్దీన్ కోరారు. జిల్లా కలెక్టర్, ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఒటర్లకు ఓటరు హక్కుపై అవగాహన కల్పించడానికి ఐ వోట్ ఫర్ షూర్ నిర్వహిస్తున్నామని అన్నారు. ఇందులో భాగంగా శనివారం ఉదయం 6.30 గంటలకు స్థానిక పోలీస్‌స్టేషన్ నుంచి 5కె రన్ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, యువతీ, యువకులు, ప్రజలు ,స్వచ్చంద సంస్థల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ముథోల్ మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల మంజూరు

**- ఎమ్మెల్యే విఠల్‌రెడ్డిని సన్మానించిన మండల నాయకులు**

*ముథోల్, ప్రభాతవార్త :*



ముథోల్ మడల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. డిగ్రీ కాలేజ్ ఏర్పాటుకు కృషిచేసిన నియోజకవర్గ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డిని ముథోల్ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు అఫ్రోజ్‌ఖాన్ ఆద్వర్యంలో నాయకులు శుక్రవారం ముథోల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండల వాసులతో పాటు నియోజకవర్గ పరిధిలోని గ్రామాల విద్యార్థుల కోసం త్వరలో కళాశాల నిర్మించి, అందుబాటులోకి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ సురేంధర్‌రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఖాలిద్, విట్టోలి తాండ సర్పంచ్ విజేష్, సీనియర్ శ్రీనివాస్‌గౌడ్, కిష్టయ్య, బాబన్న, పోతన్న యాదవ్, బషీర్, సంజీవ్, స్థానికులు పాల్గొన్నారు.

## జిల్లా పంచాయతీరాజ్ అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన

*పెంబి, ప్రభాతవార్త :*



పెంబి మండలంలో శుక్రవారం జిల్లా పంచాయతీ రాజ్ అధికారి శ్రీలత, పీడి విజయలక్ష్మి వేరు వేరు సమయాల్లో పర్య టించారు. ఈసంద ర్భంగా మండలంలోని ఎంపిడివో, ఈజీఎస్ కార్యాల యాలను , అంగన్‌వాడీ కేంద్రాలను, గ్రామపంచాయతీ కార్యాలయాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కార్యాలయాల్లోని మరుగుదొడ్లు, అధికారుల పనితీరును తనిఖీ చేశారు. ట్రైనింగ్ ఐఏఎస్ అధికారులు పెంబి మండలంలో కొన్ని రోజులు శిక్షన తీసుకోనున్నట్లు ఈసందర్భంగా తెలిపారు. వారి వెంట డిఎల్‌పివో , ఎంపిడివో సుధాకర్, ఎంపివో రత్నాకర్, పంచాయతీ కార్యదర్శి అనిల్ ఉన్నారు.

# నిర్మల్ వార్త



## బీజేపీ బంద్‌లో స్వచ్ఛందంగా పాల్గొన్న వ్యాపారసంస్థలు

**- వ్యాపారసంస్థలు తెరిపిస్తున్న పోలీసులతో వాగ్వాదానికి దిగిన బీజేపీ నాయకులు**

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



నిర్మల్ బంద్‌కు బీజేపీ పిలుపునివ్వడంతో వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంలో ప్రభుత్వం బంద్‌ను విఫలం చేయాలని పోలీసుల చేత అక్కడక్కడ బలవంతంగా వ్యాపార సంస్థలను తెరిపించే ప్రయత్నం చేస్తున్నారని సమాచారం అందగానే రావుల రాంనాథ్ కార్యకర్తలతో కలిసివెళ్లి పోలీసులతో వాగ్వాదానికి దిగి బంద్‌ను విజయవంతం చేయడం జరిగింది. పోలీసులు మాకు సహకరించకుంటే జరిగే పరిణామాలకు మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించడంతో పోలీసులు అక్కడి నుంచి వెనుదిరిగారు.

## నిర్మల్ జిల్లా ఎస్పీ, కలెక్టర్‌లను కలిసిన డిపో మేనేజర్

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



నిర్మల్ ఆర్టీసీ డిపో మేనేజర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రతిమరెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ప్రవీణ్ కుమార్, జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. నిర్మల్ ఆర్టీసీ డిపోను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని, తమవంతు సహకారం అంది ంచాలని ఆమె కోరారు.

## డ్రైనేజీల నిర్మాణానికి రూ.2 లక్షల ప్రొసిడింగ్ కాపీ అందజేత

*లోకేశ్వరం, ప్రభాతవార్త : తదల*



లోకేశ్వరం మండలంలోని పుస్పూర్ గ్రామానికి జిల్లాఆ పరిషత్ నిధుల నుంచి డ్రైనేజీల కొరకు రెండు లక్షల రూపాయల నిధులు మంజూరు కాగా శుక్రవారం రోజు ప్రొసిడింగ్ కాపీని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మెన్ లోలం శ్యాంసుందర్, ఎంపిపి లలిత భోజన్న, సర్పంచ్‌లు ముత్తాగౌడ్, దిగంబర్, ఎంపిటిసి పోతన్న, మాజీ ఎంపిపి సాగర్, మాజీ ఎంపిటిసి సుధాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ కమిటి అధ్యక్షుడు సాయరెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల వార్త

# 3వ రోజు సమ్మెలో భాగంగా నల్ల రిబ్బన్‌తో నిరసన

**-కాంట్రాక్ట్ ఎఎన్ఎంల న్యాయమైన డిమాండ్ ప్రభుత్వం పరిష్కరించాలి**

**సమ్మె శిబిరాన్ని సందర్శించి, మద్దతు తెలిపిన ప్రజాప్రతినిధులు, ప్రజా ఉద్యోగ సంఘాల నాయకులు**



మంచిర్యాల, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వైద్య ఆరోగ్య శాఖలో పని చేస్తున్న అన్ని రకాల కాంట్రాక్ట్ ఎఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలని చేపట్టిన సమ్మె 3వ రోజు చేరింది. శిబిరంలో నల్ల రిబ్బన్‌తో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో రంగు రాజేశం ఉమ్మడి జిల్లా ఉద్యోగ సంఘాల కన్వీనర్ మాట్లాడుతూ గ్రామాల్లో పేదలకు వైద్యసేవలు అందించే దాంట్లో ఎఎన్ఎంల పాత్ర చాలా కీలకం, ప్రభుత్వం మీ సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతున్నామని మంచిర్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ గాజుల ముకేష్ గౌడ్ ఉమ్మడి జిల్లా మహిళా నాయకురాలు అత్తి సరోజ సమ్మె శిబిరాన్ని సందర్శించి అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైద్య శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఎఎన్ఎంల సమస్యలు పరిష్క రించాలని చేస్తున్న పోరాటం న్యాయమైనది. 20 ఏండ్లు సేవలు అందించిన ఎఎననఎంలను ప్రభుత్వం రెగ్యూలర్ చేయకుండా కొత్త నోటిఫికేషన్ ఇవ్వడం సరైంది కాదని, కారోనా సమయంలో ప్రాణాలకు తెగించి ప్రజల ప్రాణాలను కాపాడిన వీరిని ప్రభుత్వం గుర్తించకపోవడం దారుణమని మీ హక్కుల సాధనకై మీరు చేస్తున్న పోరాటంలో మేము కూడా మీ వెంట ఉంటామన్నారు. మెహర్ బాబా బీసీ హాస్టల్ వర్కర్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఎఎన్ఎంలు చేస్తున్న సమ్మెకు మద్దతు తెలియజేస్తూ కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం విధానం మారాలి. కనీస వేతనం, ఉద్యోగం భద్రత కల్పించడంలో ప్రభుత్వం విఫలమైంది. ఈ కార్యక్రమంలో దుంపల రంజిత్ కుమార్ జిల్లా గౌరవ అధ్యక్షులు, బిసి హాస్టల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి శ్రీవిద్య నాయకులు సత్తన్న, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# టాలెంట్ టెస్ట్ పస్ట్ లెవల్‌లో బెల్లంపల్లి సిఓఈ విద్యార్థుల ప్రతిభ

**-అభినందించిన ఆర్సీవో కొప్పుల స్వరూపరాణి, ప్రిన్సిపాల్ సైదులు**



బెల్లంపల్లి, ప్రభాతవార్త

అత్యంత ప్రతిష్టాత్మకమైన అగాఖన్ అకాడమీ నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్స లెన్సీ (సిఓఈ) బెల్లంపల్లి విద్యార్థులు ఐదుగురు అత్యంత ప్రతిభ చూపి సెకండ్ లెవెల్‌కు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ సైదులు తెలిపారు. తెలగాణ రాష్ట్ర వ్యాప్తంగా అత్యంత నాణ్యమైన విద్యను ఉచితంగా అందించడం కోసం అకాడమీ ప్రతి సంవత్సరం ప్రతిభ గల విద్యార్థులను పలు దఫాలుగా ప్రత్యేక టెస్టులు నిర్వహించి ఎంపిక చేస్తుంది. అందులో భాగంగా జూలై 11న ఫస్ట్ లెవెల్ టెస్ట్‌ను రీజియన్ స్థాయిలో నిర్వహించారు. ప్రతి గురుకులాల నుండి ఐదుగురు విద్యార్థులు ఈ టాలెంట్ టెస్ట్‌కు హాజరయ్యారు. వీరి నుండి 2వ దశ టాలెంట్ టెస్ట్‌కు రాష్ట్ర వ్యాప్తంగా 350 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. వారిలో ఆదిలాబాద్ రీజియన్ నుండి 46 మంది ఉన్నారు. ఎంపికైన విద్యార్థులను ఆదిలాబాద్ రీజియన్ ఆర్సీవో కొప్పుల స్వరూప రాణి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎంపికైన ఐదుగురు విద్యార్థులకు శుక్రవారం ప్రత్యేక అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ నెల 28వ తేదీన జరగబోయే జెకండ్ లెవెల్ టాలెంట్ టెస్ట్‌కు ఐదుగురు విద్యార్థులు మరింత నైపున్యం సాధించేలా తీర్చిదిద్దుతామన్నారు. ఈ అభినందన కార్యక్రమంలో జెవి పి కొక్కుల రాజేశ్వర్, ఉపాధ్యాయులు సింగారావు స్రవంతి, శాతరాజు తిరుపతి, దాసం అజిత, దుర్గం రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ వసతి గృహం ఎస్సీ బాలురకు పక్కా భవనం నిర్మించాలి

**-అఖిల భారత ప్రగతి శీల విద్యార్థి సంఘం (ఏఐపిఎస్‌యు) జిల్లా కార్యదర్శి బియ్యాల ప్రశాంత్**

బెల్లంపల్లి, ప్రభాతవార్త




అఖిల భారత ప్రగతి శీల విద్యార్థి సంఘం (ఏఐపిఎస్‌యు) ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ వసతి గృహం ఎస్సీ బాలురకి వెళ్లి విద్యార్థులు సమస్యలను తెలుసుకోడం జరిగింది. అనంతరం బియ్యాల ప్రశాంత్ మాట్లాడుతూ శిథిలావస్థలో భనం ఉండటం వల్ల విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదని, కాంట్రాక్టర్‌కు అప్పగించిన బిల్లు రావడం లేదని మధ్యలోనే ఆపడం జరిగింది. వర్షాల వల్ల విద్యార్థులు ఎప్పుడు కూటిపోతుందో తెలువక బిక్కుబిక్కుమంటూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని కాలం వెళ్లదీస్తున్నారని, తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులపై సవితి తల్లి ప్రేమ చూపిస్తుందని అంతేకాకుండా ఓట్ల రాజీయం చేస్తుందని, విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతుందని, వెంటనే ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి శిథిలావస్థలో ఉన్న వసతి గృహాన్ని తొలగించి పక్కా భవనాన్ని నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్యామల, రాజు, చరణ్, రాజు, సందీప్ పాల్గొన్నారు.

# హలో మాదిగ విద్యార్థి చలో హైదరాబాద్

**-ఈనెల చివరి వారంలో మాదిగల విశ్వరూప మహాసభ విజయవంతం చేయండి**

**-ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చట్టబద్ధత సాధన, మహాజన రాజ్యాధికార లక్ష్యంగా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఈనెలలో హైదరాబాద్‌లో మాదిగల విశ్వరూప మహాసభ తలపెట్టదలిచామని ఈసభకు ఆదిలాబాద్ జిల్లా మాదిగ విద్యార్థులంతా పెద్ద ఎత్తున తరలిరావాలని శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆర్ట్స్, కామర్స్ డిగ్రీ కళాశాలలో ఎంఎస్ఎఫ్ ఆదిలాబాద్ జిల్లా కో కన్వీనర్ పసుల శ్రీకాంత్ మాదిగ ఆధ్వర్యంలో మాదిగ విద్యార్థుల సమావేశాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ ఆరెల్లి మల్లేష్ మాదిగ, జిల్లా కో కన్వీనర్ గాయక్వాడ్ సూర్యకాంత్ మాదిగ, రొడ్డ రాజశేఖర్ మాదిగ, మాదిగ విద్యార్థులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**-సింగరేణి డైరెక్టర్(పిపి) జి.వెంకటేశ్వర్ రెడ్డి**

నస్పూర్, ప్రభాతవార్త



పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) జి.వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం శ్రీరాంపూర్ జీయం కార్యాలయం ఎదురుగా ఉన్న సెంట్రల్ నర్సరీని సందర్శించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సింగరేణి డైరెక్టర్(ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్)సెంట్రల్ నర్సరీలో పెంచుతున్న మొక్కల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. నర్సరీలో పెంచుతున్న మొక్కల సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యలు తెలిపారు. భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించడానికి పర్యావరణానికి హాని కలిగించే చర్యలు మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీపిపి జనరల్ మేనేజర్ బసివి రెడ్డి, ఎస్వోటు జీయం కె.రఘు కుమార్, డీజీయం (సివిల్) శివ రావు, ఫారెస్ట్ మేనేజర్ రమణా రెడ్డి, ఎన్విరాన్మెంటల్ ఆఫీసర్ హనుమాన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘంలో ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి

మంచిర్యాల, ప్రభాతవార్త

బీసీ సంక్షేమ సంఘం మంచిర్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో బహుజన విప్లవకారుడు శ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌జయంతి ఉత్సవాలను చార్వాక ట్రస్ట్ హాల్ యందు నిర్వహించారు. సర్దార్ పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగించాలని, బహుజన ఐక్యత వర్ధిల్లాని, బహుజనులు రాజ్యాధికారం చేపట్టే దిశగా అడుగులు వేయాలని డా.నీలకంఠేశ్వర్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డా.చంద్రమోహన్ గౌడ్, యువత జిల్లా అధ్యక్షులు నరేందర్ నాయుడు, నాయకులు రమేష్ , రాజారెడ్డి, రమేష్ చారీ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి పంటపై రైతులకు అవగాహన

**- జాతీయ మార్కెట్‌లో పత్తి అమ్మకాలు చేపట్టాలి**

పెంబి, ప్రభాతవార్త :



తెల్ల బంగారంగా రైతులు పిలిచే పత్తి పంటను కొన్ని పోస్టు హార్వెస్ట్ యాజమాన్య పద్ధతులు పాటించడం వల్ల ఆన్‌లైన్ మాధ్యమంగా జాతీయ అంతర్జాతీయ మార్కెట్‌లలో అత్యధిక ధరకు అమ్ముకోవచ్చని మల్టీ కమోడిటీ ఎక్స్‌చేంజ్ సంస్థ ముంబై అసిస్టెంట్ వైస్ ప్రసిడెంటట్ బద్రుద్దిన్ ఖాన్ అన్నారు. శుక్రవారం రోజున మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయశాఖ అధికారులతో కలిసి పెంబి ట్రైబల్ ఎఫ్‌పిఓ మ్యాక్స్ సంఘ సభ్యులు, ఆసక్తిగల రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారకు. ఈ సందర్భంగా సంస్థ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ రైతులు కేవలం ముడి పత్తిని అమ్మడం కన్నా జిన్నింగ్ చేసిన పత్తిని బెళ్లుగా చేసి అమ్మడం ద్వారా రైతులకు అధిక ధర లభిస్తుందని తెలిపారు. మండల కేంద్రం నుంచి సంస్థ గోదాములకు బేళ్లను తరలించడానికి అయ్యే రవాణా ఖర్చు, గోదాం రెంటు, ఇన్సురెన్స్ ఖర్చులలో సగం వరకు సంస్థనే భరిస్తుందని తెలిపారు. బయట మార్కెట్‌లో జరిగే ధరల హెచ్చు తగ్గులతో సంబంధం లేకుండా సంస్థ ముందుగా రైతులకు హామీనిచ్చిన మద్దతు ధరను ఇస్తామన్నారు. బాహ్య మార్కెట్‌లో పత్తి ధర ఎక్కువ ఉన్న సందర్భంలో పెరిగిన ధరలకు అనుగుణంగా రైతులకు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ ఎఫ్‌పిఓ అధ్యక్షులు టీకాజీ, ఏఈఓలు రాజ్‌కుమార్, గంగజల, రిలయన్స్ డిపిఎం రాజేందర్, సిసిడి ఫౌండేషన్ ఫీల్డ్ ఆఫీసర్ శివరాజ్, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## జాతీయభావం పెంపొందేలా జిల్లాలో గాంధీ చిత్ర ప్రదర్శన

### ... జిల్లా ఇంచార్జి విద్యాధికారి ఉదయ్‌బాబు

కుమ్రం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త :



జాతీయ భావం పెంపొందేలా జిల్లాలు మహత్మా గాంధీ చిత్ర ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇంచార్జి విద్యాధికారి మరియాల ఉదయ్‌బాబు, జిల్లా పౌర సంబంధాల అధికారి కృష్ణమూర్తి ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల ముగింపు కార్యక్రమాలలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చిత్ర ప్రదర్శన జరుగుతుందని తెలిపారు. జిల్లాలోకి కేబి థియేటర్లో 120 మంది విద్యార్థులు, కాగజ్‌నగర్ పట్టణంలోని వెంకటరమణ థియేటర్లో 795 మంది విద్యార్థులు చిత్రాన్ని తిలకించారని తెలిపారు. ఈనెల 24వ తేదీ వరకు చిత్ర ప్రదర్శన ఉంటుందని, విద్యార్థులు, ప్రజలు ఈ అవకాశాన్ని వివినియోగించుకోవాలని తెలిపారు.

## నోటు కి ఓట్లు అమ్ముకోవద్దు

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :



ప్రజలు నోటు కి ఓట్లు అమ్ముకోవద్దని బీసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రమేష్ అన్నారు. శుక్రవారం ఆసిఫాబాద్ మండలంలోని దద్పాపూర్ గ్రామంలో బీసి సంక్షేమ సంఘం నాయకులతో కలిసి ఆయన పర్య టించారు. గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రూ. 500 మందుకి మనం ఓట్లు అమ్ముకుంటే 5 సంవత్సరాలు బానిసలుగా బతకాల్సిందేని తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రజలందరూ సంఘటితమై సరైన నాయకున్నీ ఎక్కుకోవాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి చేయకుండా కేవలం ఓట్ల కోసం వచ్చే రాజకీయ నాయకులని నిలదీయాలన్నారు. రానున్న ఎన్నికల్లో రాజకీయ పార్టీలు కలిసి జనరల్ స్థానాల్లో బీసి అభ్యర్థుళకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు నగోసి శంకర్, పటేల్, బీసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వైరగాడే మారుతి పటేల్, బీసి యువజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు మారుతి, బీసం సంక్షేమ సంఘం ఆసిఫాబాద్ మండల అద్యక్షుడు సిరికొండ సాయి కృష్ణ, గ్రామ పటేల్, ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దంపతులచే అన్నదాన సత్రంలో వెంకటేశ్వర కళ్యాణం

కాగజ్‌నగర్ టౌన్, ప్రభాతవార్త :



పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా కోనేరు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన సత్రం నేటికి రెండు సంవత్సరాలు పూర్తి అయి మూడవ సంవత్సరం ప్రారంభవుతున్న నేపథ్యంలో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో వెంకటేశ్వర కళ్యాణం వేద పండితులచే నిర్వహించారు. అనంతరం సంత్రంలో విష్ణు సహస్రనామాల కార్యక్రమాన్ని నిర్వహించారు. సత్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా త్రిదండ శ్రీ రామచంద్ర రామానుజ జీయర్ స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ అన్నదానం కార్యక్రమం ఎంతో మహర్తరమైన కార్యక్రమం అని ఎంతో మంది పేదల ఆకలి తీర్చడం గొప్ప విషయం అన్నారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులను ఆశ్వీరదించారు. ప్రత్యేక పూల అనంతరం పూజలో పాల్గొన్న భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు దంపతులు, మార్కెట్ కమిటి చైర్మన్ కాసం శ్రీనివాస్, పట్టణంలోని పలువురు ప్రముఖులు, వ్యాపారస్తులు, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మండల ఎంపిడివోను సన్మానించిన ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లు...



**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండల పరిషత్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని ఎంపిడివో లచ్చాలు మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా అవార్డు తీసుకున్న సందర్భ:గా మండల ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపిడివో లచ్చాలు తనను సన్మానం చేసిన ఫీల్డ అసిస్టెంట్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం అధ్యక్షులు కొమ్మేట దేవయ్య, ప్రధాన కార్యదర్శి పసుల శేఖర్, ఎపివో రాపోల నాగరాజు, జేఈ రాజనర్సయ్య, సీవో కవిత, మధు, టీప సుష్మ, మనోహర్, అన్ని గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు, మండల కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 373వ జయంతి వేడుకలు

బెజ్జూర్, ప్రభాతవార్త :



బెజ్జూర్ మండల కేంద్రంలో శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 373వ జయంతి వేడుకలను గౌడ సంఘం సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న బీసి బంధు గౌడ సంఘానికి కూడా అందజేయాలని మండల కేంద్రంలో రేణుక ఎల్లమ్మ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాలకు ప్రభుత్వం భూమి కేటాయించాలని గౌడ సంఘం సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మండల అధ్యక్షులు జిల్లా సుధాకర్ గౌడ్, ఉపాధ్యాక్షులు ఒల్లాల నాగభూషణం గౌడ్, ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి కార్తిక్ గౌడ్, గౌడ సంఘం సభ్యులు కోండ్ర రవీందర్ గౌడ్, ఒల్లాల అశోక్‌గౌడ్, గట్టు తిరుపతి, గౌడ్ రంగు సురేష్‌గౌడ్, దొమ్మటి తిరుపతి గౌడ్, సక్కుల సుధాకర్ గౌడ్, తిరుపతి గౌడ్, రమేష్ గౌడ్, శరత్ గౌడ్ పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో పఠనాభివృద్ధి పెంపొందించేలా కృషిచేయాలి

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :



విద్యార్థుల్లో పఠనాభివృద్ధి పెంపొందించేలా కృషిచేయాలని ఇంచార్జి డీఓ ఉదయ్‌బాబు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని జడ్పీహెచ్‌ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ల రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్లు వినియోగించుకొని మీ పరిధిలోని అన్ని పాఠశాలల్లో రీడింగ్ కాంపెయిన్ పకడ్బందీగా నిర్వహించాలన్నారు. అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఉప్పులేటి శ్రీనివాస్ మాట్లాడుతూ సీఆర్‌పిలు అందరూ ఈ గ్రంథాలయ పుస్తకాల వినియోగం పాఠశాలలో సక్రమంగా వినియోగించేలా చూడాలని, గ్రంథాలయ కమిటిల పనితీరు, విద్యార్థులు గ్రంథాలయ పుస్తకాలు సరిగా వినియోగిస్తున్నారా లేదా పరిశీలించి వారికి దిశానిర్ధేశం చేయాలన్నారు. అనంతరం రీడింగ్ కంపెయన్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సెక్టోరల్ అధికారి సుభాష్, రూమ్ టు రీడ్ జిల్లా ఇంచార్జి జెనిఫర్, రిసోర్స్ పర్సన్ శంకర్ రూమ్ టూ రీడ్ సభ్యులు, 15 మండలాలలోని అన్ని కాంప్లెక్స్‌ల రిసోర్స్ పర్సన్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

కాగజ్‌నగర్ టౌన్, ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణంలోని సంజీవయ్య కాలనీకి చెందిన కిలారి నాగయ్య అనే వ్యక్తి తన ఇంట్లో ఉన్న చెట్టుకు ఉరి వేసుకొని ఆతన్మత్య చేసుకున్నాడు. గత కొద్ది రోజుల క్రితం తన భాగ్య అనారోగ్యంతో మరణించడంతో మనస్థాపన చెంది ఉరివేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రతీ వారంలో వందగొర్రెల యూనిట్లు గ్రౌండింగ్ చేసేలా పటిష్ట చర్యలు తీసుకోవాలి


### - గృహలక్ష్మి పథకంకింద నిబంధనల ప్రకారం లబ్ధిదారుల ఎంపిక పకడ్బందీగా చేయాలి

### - ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి తెలంగాణకు హరితహారం, గృహలక్ష్మి, ఇంటి పట్టాల పంపిణీ, జీవో 59, నోటరీ భూముల క్రమబద్దీకరణ, బీసీ, మైనార్టీలకు లక్ష ఆర్థిక సహాయం, గొర్రెల పంపిణీ, కారుణ్య నియామకాలు వంటి పలు అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్వాతంత్ర దినోత్సవ వజ్రోత్సవ వేడుకల ముగింపు సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆగష్టు 26న కోటి మొక్కలు నాటేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, మన జిల్లాకు కేటాయించిన లక్ష్యం ప్రకారం మొక్కలు నాటేందుకు స్థలాలు గుర్తింపు, గుంతల తవ్వకం చేపట్టాలని అన్నారు. సంపద వనాల లక్ష్యాలు, తెలంగాణకు హరితహారం లక్ష్యాలను గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతీ వారం జిల్లాలో 100 గొర్రెల యూనిట్లను గ్రౌండింగ్ జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, గొర్రెల కొనుగోలు, లబ్ధిదారుల ఎంపిక, గొర్రెలకు భీమా సౌకర్యం కల్పన, తదితర వాటిపై పకడ్బందీగా జరగాలని, బీసీ కులవృత్తులకఉ ఆర్థిక సమాయం, సంబంధించి వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, మైనార్టీలకు ఆర్థిక సహాయం సంబంధించి మన జిల్లాకు కేటాయించిన లక్ష్యం ప్రకారం లబ్ధిదారుల ఎంపిక చేసే సహాయం అందించాలని సూచించారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల రెగ్యులరైజేషన్ ప్రక్రియ పూర్తిచేసి పత్రాల పంపిణీ త్వరగా పూర్తిచేయాలని అన్నారు. గృహలక్ష్మి పథకం కింద వచ్చిన దరఖాస్తులను ప్రభుత్వ మార్గదర్శలకాల ప్రకారం ఎంపికచేసి లబ్ధిదారుల జాబితా తయారు చేసి ఆమోదం తీసుకుని మంజూరు చేయాలని తెలిపారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి, అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం




**-హాజరు కాని అధికారులు**

**ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:**
ప్రతి మూడు నెలలకోసారి జరిగే మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా కొనసాగింది. శుక్రవారం ఎంపీపీ పోటే శోభ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అధికారులు గైర్హాజరయ్యారు. మొత్తం 16 అంశాలపై చర్చ జరగాల్సి ఉండగా కేవల విద్య వైద్య, వ్యవసాయ, ఐసీడీఎస్, ఐటీడీఏ, ఇంజనీరింగ్, ఐకేపీ శాఖలపై సభ్యులు అడిగిన సమస్యలపైన ప్రస్తావించారు. మిగితా పంచాయతీరాజ్, ఇంజనీరింగ్, ఆశ్రమ పాఠశాల శాఖల అధికారులు హాజరు కాకపోవడంతో సమస్యలు ఎవరికి చెప్పాలోనని గౌరవ సర్పంచుల, ఎంపీటీసీలు మండిపడ్డారు. ప్రతి సర్వసభ్య సమావేశంలో కొందరు శాఖ అధికారులు హాజరు కాకపోవడంతో సమస్యలు ఎలా తీరుస్తాయన్నారు. ఈసారి ఎంపీడీఓ సమావేశ మందిరానికి బదులు రైతువేదికలో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడంతో చాలా మంది అధికారులకు, గౌరవ సభ్యులకు స్పష్టమైన సమాచారం లేక పోవడంతో నానా అవస్థలు పడ్డారు. ఐటీడీఏ ఇంజనీర్ అధికారి తన నివేదికను చదివి వినిపించారు. ఏదీ ఏమైనా ప్రతి మూడు నెలలకోసారి జరిగే మండల సర్వసభ్య సమావేశం ప్రజల సమస్యలను పక్కకు పెట్టి నామ మాత్రంగా కొనసాగిస్తున్నట్లు గౌరవ సభ్యులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. అనంతరం స్థానిక ఎంపీడీఓ పుష్పలతకు ఐటీడీఏ ఉత్తమ అధికారిగా అవార్డు రావడంతో ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సర్వసభ్య సమావేశంలో జడ్పీటీసీ అర్క పుష్ప లత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
తలమడుగు మండలంలోని లాల్‌గడ్ గ్రామానికి చెందిన కుద్మత సీతారాం కూతురు మరణించారు. అలాగే కుమలాపూర్ గ్రామానికి చెందిన బెల్లపు గంగారాం కుమారుడు కృష్ణ అనారోగ్యంతో మృతి చెందారు. అలాగే లింగి గ్రామానికి చెందిన లింగంపల్లి అఖిల్ తండ్రి లింగంపల్లి ఆడెల్లు అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబ సభ్యులను మాజీ పార్లమెంట్ సభ్యులు గూడెం నగేష్ పరామర్శించారు. ఆయన వెంట జిల్లా నాయకులు కనపర్తి చంద్రకాంత్, ఎక్స్ జడ్పీటీసీ జక్కుల ప్రభాకర్ సుంకిడి సర్పంచ్ మహేందర్ యాదవ్, పొచ్చన్న బొంద్ల వెంకటస్వామి, డాక్టర్ రవీందర్, తోట సురేష్, శంకర్ ఉత్తం, తానాజీ, అశోక్, నారాయణ, సురేష్, రాజేశ్వర్, తొడసం శంకర్, దుర్వా కిషన్ పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో బహుజన రాజ్యం సాధిస్తాం



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతి పురస్కరించుకొని ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ భవన్ నుంచి బస్టాండ్ దాకా ర్యాలీ నిర్వహించి, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి బీఎస్పీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బీఎస్పీ జిల్లా అధ్యక్షులు గడుగు మహేందర్, ఇన్‌చార్జి రాత్నపురం రమేశ్ మాట్లాడారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఝూంజే లక్ష్మీకాంత్, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ యాదవ్, జిల్లా మహిళ కన్వీనర్ ప్రేమకళ, అసెంబ్లీ అధ్యక్షులు మెస్రం మీన, పంచాక్షరి సృజన్, వెట్టి దేవిదాస్, ఛత్రపతి అరవింద్ పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపితే కేసు నమోదు



**ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:**
మద్యం సేవించి వాహనాలను నడపడం వల్ల అత్యధిక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఇంద్రవెల్లి ఎస్ఐ డి సునీల్ అన్నారు. శుక్రవారం స్థానిక పోలీసు స్టేషన్ వాహనదారులకు ప్రమాదాలకు కారణమవుతున్న విషయాలపై అవగాహన కల్పించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా మద్యం సేవించి వాహనాలు నడపడం నేరమన్నారు. మద్యం సేవించి వాహనాలను ఎట్టి పరిస్థితుల్లో నడపవద్దన్నారు. మద్యం సేవించి వాహనాలను నడపడం వల్ల చిన్న చిన్న తప్పులకు జైలు శిక్ష అనుభావించాల్సి వస్తుందని సూచించారు.

## నామకరణం మహోత్సవంలో ఎంపీపీ



**ఉట్నూర్, ప్రభాతవార్త:**
ఉట్నూర్ పట్టణానికి చెందిన యువ నాయకులు సాడిగే రాజ్‌కుమార్ అల్లుడు యొక్క తొట్టే నామకరణ కార్యక్రమానికి ఉట్నూర్ ఎంపీపీ పంద్ర జైవంత్ రావ్ పీజేఆర్, ఎంపీడీఓ తిరుమల, బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు కాంబ్లె ప్రజ్ఞశీల్, సుశీల్, భుజంగ్‌రావ్ హాజరై చిన్నారిని, దీవించి వారి కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## పరామర్శించిన బీఆర్ఎస్ జిల్లా నాయకురాలు



**ఉట్నూర్, ప్రభాతవార్త:**
మండలంలోని సీనియర్ ఆంధ్రజ్యోతి రిపోర్టర్ సుదర్శన్ కుమారుడు శేఖర్ అకాల మరణం చెందడం చాలా బాధకరమైన విషయమని, వారి కుటుంబానికి దేవుడు మనశ్శాంతి కలిగించాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని బీఆర్ఎస్ జిల్లా నాయకురాలు జాదవ్ సుమన్‌బాయి తెలియజేశారు. అలాగే లక్కారం గ్రామంలో హారిపెల్లి ఆశన్నను పరామర్శించారు. ఆరెపెల్లి ఆశన్న తండ్రి సాయన్న ఇటీవల మృతి చెందారు. శుక్రవారం జిల్లా నాయకురాలు జాదవ్ సుమన్ బాయ్ లక్కారం గ్రామానికి వెళ్లి ఆశన్న కుటుంబ సభ్యులను కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ వార్త

## పాపన్నగౌడ్‌కి నివాళులర్పించిన బీఎస్పీ నాయకులు



**ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:**
కులమతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావాలన్న తపనతో ప్రజాస్వామిక స్ఫూర్తితో అనాటి కాలంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాడడం గొప్ప విషయమని బీఎస్పీ ఖానాపూర్ నియోజక వర్గ నాయకులు సోయం రాందాస్ అన్నారు. శుక్రవారం బీఎస్పీ కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో బీఎస్పీ మండల అధ్యక్షులు పెందూర్ అంకుష్, ఖానాపూర్ నియోజక వర్గ ఉపాధ్యక్షులు వావల్కర్ శివాజీ, సాయికుమార్, దీపక్, మురారి రవి, మాదవ్ పాల్గొన్నారు.

## ఘనంగా సర్వాయి పాపన్న జయంతి



**నేరడిగొండ, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. నేరడిగొండ మండల గౌడ సంఘం అధ్యక్షులు లింగాల సంతోష్‌గౌడ్ మాట్లాడారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షులు అతికం సుభాష్‌గౌడ్, గౌరవ సలహాదారులు అశోక్‌గౌడ్, గజ్జల శ్రీనివాస్‌గౌడ్, జాగిరి రాజాగౌడ్, చంద్రశేఖర్‌గౌడ్, రవిచంద్రగౌడ్, లక్ష్మణ్‌గౌడ్, అంజాగౌడ్ పాల్గొన్నారు.

## కొనసాగుతున్న రోడ్డు పనులు

**జైనథ్, ప్రభాతవార్త:**
గత కొన్ని రోజులుగా తర్నం బ్రిడ్జి మీదుగా రాకపోకలు నిలిపివేయడం జరిగింది. తిరిగి బ్రిడ్జి పక్క భాగంలో నుంచి తిరిగి రాకపోకలు పున: ప్రారంభం జరుగుతుంది. దీనికి సంబంధించి జోగు ఫౌండేషన్ ద్వారా దీనికి సంబంధించి రోడ్డు పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. ఈకార్యక్రమానికి డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, జైనథ్ మండల ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, రైతుబంధు మండల కో ఆర్డినేటర్ లింగారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ పురుషోత్తంయాదవ్, నాయకులు ప్రభాకర్ అక్కడికి వెళ్లి పరిశీలించారు.



# ఘనంగా సర్వాయి పాపన్న జయంతి వేడుకలు



కడెం, ప్రభాతవార్త :

రాచరికపు వ్యవస్థ నీడలో జమీందారులు జాగిర్దారుల అరాచకాలను సహించలేక కడుపు మండి కత్తి పట్టిన వీరుడు దళిత బహుజనులు ఏకమై పోరాడుతూనే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని ఎంపిపి అలెగ్జాండర్ మండల గౌడ సంఘం నాయకులు అన్నారు. శుక్రవారం నిర్మల్ జిల్లా కడెం మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 373వ జయంతి కార్యక్రమాన్ని మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా వారు పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాలులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ 17వ శతాబ్దంలో రాచరికపు వ్యవస్థ నీడలో జరుగుతున్న అరాచకాలను సహించలేక దళిత బహుజనులు ఏకమై పోరాడితేనే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన సామాన్యుడు పాన్న గౌడ్ అని కొనియాడారు. పాపన్నగౌడ్ వీరత్వానికి గుర్తుగా లండన్ మ్యూజియంలో ఆయన విగ్రహాన్ని పొందుపరిచారన్నారు. ఆధిపత్య కులాల అధికారాన్ని బానిసత్వాన్ని దిక్కరించి దళిత బహుజనులను రాజ్యాధికారంవైపు నడిపించిన తొలి బముజన రాజు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అనిపేర్కొన్నారు. ఆయన ఆశయాలను ముందుకు కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఇంచార్జి నాయకులు బన్సీలాల్ రాథోడ్ పాల్గొని పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలవేసి స్థానిక గౌడ జర్నలిస్టులు దశిగౌడ్ రాజేశ్వర్‌గౌడ్‌లను శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల గౌడ సంఘం నాయకులు కులస్తులు రాముగౌడ్, శేఖర్‌గౌడ్, రాజేశ్వర్‌గౌడ్, తిరుపతిగౌడ్, దశాగౌడ్, రాముగౌడ్, శ్రీనివాస్, సాయికుమార్, మండల గౌడ నాయకులు, కులస్తులు, బీఎస్పీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్ధార్ సర్వాయి పాపన్న గౌడన జయంతి వేడుకలు



మంచిర్యాల, ప్రభాతవార్త

తెలంగాణ బీసీ జాగృతి ఆధ్వరనయంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతి కార్యక్రమాలను మంచిర్యాల పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గాజుల ముఖేష్ గౌడ్ పల్లె భూమేష్ నల్ల శంకర్ చుంచు రాజకిరణ్ డాక్టర్ రమణ అత్తి సరోజ అక్కల తిరుపతి దోమ్మటి అర్జున్ బెల్లంకొండ మురళి నీలి శ్రీనివాస్ పడాల రామన్న మట్టల రమేష్ పారిపెల్లి శ్రీనివాస్ తిరుమల యాదవ్ రాజేశం గౌడ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ బీసీ జాగృతి జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తొలి బహుజన రాజుగా ఆనాటి మొగల్ చక్రవర్తులను ఎదిరించి గోల్కొండ కోటను పాలించిన బీసీ కులాల ముద్దుబిడ్డ అని అతని ఆశయాలను తెలియజేయడంలో ప్రభుత్వాలు అన్ని విఫలమైన సందర్బంలో విదేశీయులు అతని ధీరత్వాన్ని గుర్తించే వరకు మన పాలకులకు తెలియలేని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ జాగృతి పట్టన అధ్యక్షుడు వైద్య భాస్కర్ ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి లక్ష్మణ్, కోశాధికారి సల్ల విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు పెద్దపల్లి సూరన్న, బియ్యాల సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి చొరవతో స్వగ్రామం చేరుకున్న రమేష్ మృతదేహం

సారంగాపూర్, ప్రభాతవార్త :

కౌట్ల(బి) గ్రామానికి చెందిన రమేష్ ఇటీవలే దుబాయ్‌లో చనిపోయాడు అని తెలిసిన వెంటనే ఎంపిపి మహిపాల్‌రెడ్డి మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన వెంటనే కేటిఆర్ మంత్రితో మాట్లాడి దుబాయ్ నుంచి మృతదేహాన్ని తెలంగాణకు రప్పించడం జరిగింది. వెంటనే మృతదేహాన్ని హైదరాబాద్ నుంచి కౌట్ల గ్రామానికి ఉచిత అంబులెన్స్‌లో తీసుకువచ్చారు. వారి కుటుంబ సభ్యులు అలాగే ఎంపిపి మహిపాల్‌రెడ్డి, కౌట్ల గ్రామ ప్రజలు మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎఫ్ఏల నూతన కమిటీ ఎన్నిక



కొత్తగూడ ఆగస్టు 18 ప్రభాతవార్త

ఉపాధి హామి పథకంలో విదులు నిర్వహిస్తున్న కొత్తగూడ మండల ఫీల్డ్ అసిస్టెంట్‌లు నూతన సంఘం ఏర్పాటు చేసి మండల కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా దనసరి శ్రీరాములు, ప్రధానకార్యదర్శి మద్దెల వెంకటేశ్వర్లు, ఉపాధ్యాక్షులు సంగి సోములు, సహాయ కార్యదర్శి గందసిరి విజేందర్, కోశాధికారి గాదరి ఉపేందర్, కార్యవర్గ సభ్యులు గట్టి వినయ్ కుమార్, కంగల రాజు, కుంజ లక్ష్మినారాయణ, మేడ సుధాకర్, పర్షిక రవీందర్, బొళ్ళం భాగ్యమ్మలను ఎన్నుకున్నట్లు శ్రీరాములు తెలిపారు.

## చరవాణిని బాధితుని చేతికి అందించిన పోలీసులు

కొత్తగూడ ఆగస్టు 18 ప్రభాతవార్త

గుండాల గ్రామానికి చెందిన ఇరుప పొట్టయ్య అనే వ్యక్తి ఇటీవల కొత్తగూడ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఒక పెళ్లికి హాజరయ్యే క్రమంలో పొట్టయ్య చరవాణి పోగొట్టుకొవడంతో ఆయన వెంటనే కొత్తగూడ పోలీస్ స్టేషన్ ని సంప్రదించగా సిఈఐఆర్ యాప్ ద్వారా తన చరవాణి ని చాకచక్యంగా కనిపెట్టి శుక్రవారం గూడూరు సిఐ ఫణిధర్ చేతుల మీదుగా పొట్టయ్యకు అందజేశామని ఎస్సై నగేష్ తెలిపారు.



## రేఖక్క - రాకక్క నినాదం ప్రజల్లోకి తీసుకువెళ్తాం

- కాంగ్రెస్ నాయకుడు వినోద్ నాయక్



ఖానాపూర్, ప్రభాతవార్త :

ఇటీవల ఇంద్రవెల్లి మండలం డోంగర్‌గావ్ హనుమాన్ విగ్రహం వెండి కళ్లు తీసుకువెళ్లిన ఘటన ఆదివాసులు విషయం ప్రశ్నించినందుకు కాంగ్రెస్ నాయకులు వినోద్‌నాయక్‌పైన కేసు పెట్టిన విషయాన్ని ఖండిస్తూ శుక్రవారం ఖానాపూర్ వసతి గృహంలో ఖానాపూర్ కాంగ్రెస్ నాయకఉలు నియోజకవర్గస్థాయి పత్రికా సమావేశం నిర్వహించారకు. ఈ సందర్బంగా వినోద్ నాయక్ మాట్లాడుతూ ఎమ్మెల్యే రేఖానాయక్ చేసిన అవినీతిపైన ఎన్నిసార్లు కొట్లాడిన స్పందించని ఎమ్మెల్యే ఈరోజు వెండి కళ్ల విషయంలో స్పందించింది అంటే తను చేసిన అవినీతి అంతా నిజం అని ఒప్పుకున్నట్లు అని, ఈరోజు డోంగర్‌గావ్‌లో సవాల్ విసిరిన ఎమ్మెల్యే వారం రోజులు అయినా గ్రామాన్ని సందర్శించలే అని, వెండి కళ్లు కూడా పంపకుండా ప్రశ్నించిన మాపైన కేసులు పెట్టడం అహంకారానికి నిదర్శనం అని అన్నారు. ఇక్కడ నుంచి ఖానాపూర్ కాంగ్రెస్ నాయకుల ముకుమ్మడిగా సవాల్ విసురుతున్నాం అని, దమ్ముంటే ఛలో ఛలో డోంగర్‌గావ్‌కి పిలుపునివ్వాలని ఎమ్మెల్యేకి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏ గ్రామం వెళ్లినా అవినీతి, అక్రమ కేసులు ఆలయాల పవిత్రత దెబ్బతీయడం చేస్తున్నారని, కాబట్టి ఇప్పటి నుంచి గ్రామంలో రేకక్క రాకక్క నినాదం పిలుపునిస్తామని, ఖానాపూర్ నియోజకవర్గ ప్రజలు రేఖానాయక్ ఎక్కడ కనిపించిన రేఖక్క రాకక్క పిలుపునివ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెండోర్ ప్రభాకర్, మడిగెల గంగాధర్, సతీష్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, భీంరావు, ప్రభుదాస్, ఫసి ఉల్లా, నందునాయక్, తరిశంకర్, అన్ని మండలాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గూడూరులో దొంతి జన్మదిన వేడుక

గూడూరు, ఆగస్టు 18, ప్రభాతవార్త

నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకుడు దొంతి మాధవరెడ్డి జన్మది నవేడుకను యూత్ కా ంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం గూడూరులో ఘనంగా నిర్వహించారు. ఈమేరకు ఆ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్‌నాయకులు కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. అనం తరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి చిట్టె వెంకటేశ్వర్లు, యూత్ అధ్య క్షుడు బొల్లికొండ మధు, అ గ్రెం వీరస్వామి, ఎడ్ల నరేష్‌రెడ్డి, బాలాజి, రవి, పూజరి శంకర్, గడిల రమేష్, హెచ్చు శివకృష్ణ పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి సాయం

గూడూరు, ఆగస్టు 18, ప్రభాతవార్త

మండలంలోని సీతానాగారం గ్రామానికి చెందిన చెన్న వెంకటలక్ష్మి ఇటీవల మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను అక్కడి యంగ్ ఇండియా సేవాసమితి ప్రతినిధులు శుక్రవారం పరామరి ్శంచారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి 50 కేజీల బియ ్యం అందజేసారు. కార్యక్రమంలో సేవాసమితి ప్రతినిధులు భూక్య మంగీలాల్, మైదం రాజు, మన్మోహన్‌రెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బాలికల వసతిగృహం సందర్శించిన తహసిల్దార్

గూడూరు, ఆగస్టు 18, ప్రభాతవార్త

పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలోని గిరిజన సంక్షేమశాఖ బాలికల ఆశ్రమోన్నత పాఠశాలకు అనుబంధంగా నిర్వహిస్తున్న వసతిగృహాన్ని తహసిల్దార్ అశోక్‌కుమార్ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వసతిగృహ పరిసరాలను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేసారు. డైనింగ్‌హాల్‌ను పరిశీలించి పరిశు భ్రతను ఖచ్చితంగా పాటించాలని కోరారు. బాలికలకు వడ్డించిన ఆహార పదార్థాలను పరిశీలించారు. అనంతరం బాలికలతో మాట్లాడి

# బిజేపి తలపెట్టిన నిర్మల్ బంద్ విజయవంతం



**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త**

నిర్మల్ మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్ రద్దు చేయాలని ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షకు మద్దతుగా శుక్రవారం రోజున బిజేపి నాయకులు నిర్మల్ బందుకు పిలుపునివ్వడంతో వ్యాపార సంఘాలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొని విజయవంతం చేశాయి. ఈ సందర్భంలో ప్రభుత్వం బంద్‌ను విఫలం చేయాలని పోలీసుల చేత కొన్ని చోట్ల బలవంతంగా వ్యాపార సంస్థలను తెరిపించే ప్రయత్నం చేశారు. ఈ సమాచారం అందగానే రావుల రాంనాథ్ కార్యకర్తలతో వెళ్లి దుకాణాలు తెరిపిస్తున్న పోలీసులతో వాగ్వాదానికి దిగి బంద్‌ను విజయవంతం అయ్యేలా చేయడం జరిగింది. పోలీసులు మాకు సహకరించకుంటే జరిగే పరిణామాలకు మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించడంతో పోలీసులు అక్కడినుండి వెనుదిరిగారు.

**-శనివారం నిర్మల్‌కి బండి సంజయ్ రాక...**

మాస్టర్ ప్లాన్ రద్దు పై బిజేపీ నేత మాజీ ఎమ్మెలేనయ ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేపట్టిన ఆమరణ నిరహార దీక్షకు సంఘీభావం తెలపబానికి జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ శనివారం వస్తున్నట్లు బిజేపి నాయకులు తెలిపారు. ఈ మేరకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న బిజేపి శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు, పెద్ద ఎత్తున నిర్మల్‌కు రావాలని నాయకులు కోరారు

**-గంట గంటకు క్షీణిస్తున్న ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోగ్య పరిస్థితి....**

మహేశ్వర్ రెడ్డి నిరాహార దీక్ష చేపట్టి మూడు రోజులు అవుతుంది. రోజురోజుకు ఆయన ఆరోగ్యం క్షీణిస్తుంది. నిరసించిన మహేశ్వర్ రెడ్డి డాకటర్లు వైద్య పరీక్షలు నిర్వహించారు. మహేశ్వర్ రెడ్డి ఆరోగ్య పరిస్థితి గంట గంటకు క్షీణిస్తుందని వైద్యులు పేర్కొన్నారు.

# ఘనంగా సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

## జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు



**కుమ్రం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి , ప్రభాతవార్త :**

**మొదటి పేజి తరువాయి :** భారతదేశ చరిత్రలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి, అభివృద్ధి కొరకు జమిందారులు, జాగీర్దార్లకు వ్యతిరేకంగా వీరోచిత పోరాటం చేసి ప్రజల గుండల్లో చిరస్మరణీయుడిగా నిలిచిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంల ఏర్పాటు చేసిన శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణు, ఆసిఫాబాద్ జడ్పిటిసి అరిగెల నాగేశ్వ ర్‌రావు, గౌడ సంఘం నాయకులు, బీసి సంఘం నాయ కులతో హాజరై పాపన్న గౌడ్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా ఘనంగా నివా ళుల ర్పించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత నాలుగు దశాబ్దాల క్రితం బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం జమీం దారులు, జాగీర్దారులకు వ్యతిరేకంగా విరోచిత పోఆరటం చేశారని తెలిపారు. పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారింగా నిర్వహించడం సంతోషంగా ఉందని, యువత పాపన్న గౌడ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సన్మార్గంలో జీవించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి సత్యనారాయణరెడ్డి, గౌడ సంఘం నాయకులు బాలేష్‌గడ్, సుదర్శన్ గౌడ్, జగ్గాగౌడ్, మనోహర్‌గౌడ్, బీసి సంఘం జిల్లా అధ్యక్షులు రూప్ నార్ రమేష్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


# బీసిబంధు చెక్కుల పంపిణి చేసిన ఎమ్మెల్యే కోనప్ప



**కాగజ్‌నగర్, ప్రభాతవార్త :**

కాగజ్‌నగర్ పట్టణంలోని ఆరె సంఘం భవనంలో సిర్పూర్ నియోజకవర్గంలో మంజూరైన బీసి బంధు కోసం దరఖాస్తు చేసుకున్న 300 మంది లబ్దిదారులకు శుక్రవారం ఎమ్మెల్యే కోనేరు కోనప్ప చెక్కులను పంపిణి చేశ్శారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేనటువంటి సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రవేశపెడుతున్నారని దళితులకు దళిత బంధు మైనార్టీలకు మైనార్టీ బంధు బీసిలకు బీసి బంధు ఏర్పాటు చేసి లక్ష రూపాయలు సహాయం అందజేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టిన బీసీ బంధు పథకం అన్ని పథకాల లాగానే నిరంతరం కొనసాగుతూ ఉంటుందని కుటుంబం ప్రతీ ఒకరు అభివృద్ధి చెందే విధంగా పేదలకు సహాయం చేసి ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని రాబోయే కాలంలో కేసీఆర్ ప్రభుత్వాన్ని ప్రజల అధికారంలోకి తేవాలని ఈ సందర్భంగా అన్నారు. పట్టణంలోని ఆర్య సంఘం భవనానికి ఛత్రపతి వివాజీ పేరు నామకరణం చేస్తే మరో 50 లక్షలు మంజూరు చేపిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనప్ప తెలిపారు. ఈకార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, మార్కెట్ కమిటి చైర్మన్ కాసం శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ ద్దాం హుస్సేన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గజ్జి రామయ్య, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి అడ్మీషన్లు



**సిర్పూర్ (టి), ప్రభాతవార్త :**

సిర్పూర్ (టి)లో గల తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాలలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకై అడ్మీషన్లు నిర్వహిస్తున్నట్లు జిల్లా సమన్వయ అధికారి పోలోజు బాలరాజు తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ, ఎంఈసీ, సీఈసి మరియు హెచ్ఈసి గ్రూపుల్లో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు ఈ అడ్మీషన్లు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం పరీక్షలు రాసిన పదో తరగతి విద్యార్థులు తమ దరఖాస్తులను అందజేయవచ్చని తెలిపారు. బాలుర కళాశాలలో ఎంఈసి విభాగంలో ఎస్సీ 25, ఎస్సిసి ఒకటి, మైనార్టీలో ఒకటి , మరియు సీఈసి విభాగంలో ఎస్సి 7, ఎస్‌సిసి 1, మైనార్టీలో ఒకటి, కాగజ్‌నగర్ బాలికల కళాశాలలో ఎంపీసీ విభాగంలో ఎస్సీ 7 ఎస్సిసి 1 మైనార్టీ ఒకటి, ఓసీ ఒకటి సిర్పూర్ బాలికల కళాశాలలో హెచ్ఈసి విభాగంలో ఎస్సీ 12, ఎస్‌సిసి 1, మైఆనర్టీలో 1, సీఈసి విభాగంలో మైనారిటిల 1, ఓసిలో ఒకటి, సీట్లు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. ఆకస్తి గల విద్యార్థులు ఈనెల 22వ తేదిలోగా అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో కళాశాల పని దినాల్లో నేరుగా సంప్రదించగలరని ఆయన కోరారు. పదో తరగతిలో విద్యార్థులు సాధించిన మార్కుల ఆధారంగా సీటు కేటాయించడం జరుగుతుందని తెలిపారు.

## సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్

# సేవలు మరువలేనివి

### -ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగురామన్న


**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**



బహుజన హక్కుల కోసం పోరాడిన వీరుడు సర్ధార్ పాపన్నగౌడ్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని ఎమ్మెల్యే జోగురామన్న పిలుపునిచ్చారు. పట్టణంలోని ఆర్టీసీ బస్‌స్టాండ్ ఎదుట ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని శుక్రవారం ఎమ్మెల్యే లాంఛనంగా ఆవిష్కరించారు. ముందుగా విగ్రహ ఏర్పాటు కమిటీ సభ్యులు, గౌడ సంఘం నాయకులు ఎమ్మెల్యేకు సాదరంగా స్వాగతం పలికారు. రిబ్బన్ కట్ చేసిన అనంతరం కలెక్టర్ రాహుల్ రాజ్‌తో కలిసి విగ్రహాన్ని అట్టహాసంగా ఆవిష్కరించారు. ఈకార్యక్రమానికి హాజరైన వారు నినాదాలతో హోరెత్తించడంతో ఆ ప్రాంతంగా కోలాహల వాతావరణం నెలకొంది. అనంతరం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, ఆదిలాబాద్ అధ్యక్షులు అజయ్, గౌడ సంఘాల నేతలు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే

**కాగజ్‌నగర్, ప్రభాతవార్త :**



చింతలమానేపల్లి మండలం బాసాగర్ గ్రామానికి చెందిన విలసాగర్ శంకరన, విలసాగర్ విజయ్‌కుమార్‌లు 2021వ సంవత్సరంలో విద్యుత్ ఘాతంతో మృతిచెందగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే కోనేరు కోనప్ప విద్యుత్‌శాఖ ద్వారా మంజూరైన చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. విద్యుత్ శాఖ ద్వారా మంజూరైన ఇద్దరికి ఒక్కొక్కరికి 5 లక్షల చొప్పున చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందజేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సద్దాం హుస్సేన్, ఎంపీపీ డుబ్బుల నానయ్య, జడ్పీటిసి డుబ్బుల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు

# ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించండి

**ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :**



రెండు ఏఎన్ఎంలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన సమ్మె కొనసాతోంది. శుక్రవారం కలెక్టరేట్ ఎదుట సమ్మె చేస్తున్న ఏఎన్ఎంల శిబిరానికి ప్రజా ప్రతినిధులు, సంఘాల నాయకులు వచ్చి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండో ఏఎన్ఎంలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సంఘీభావం తెలిపిన వారిలో ఆసిఫాబాద్ జడ్పిటిసి అరిగెల నాగేశ్వర్‌రావు, బీసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రూప్నర్ రమేష్, బీసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్, మాలీ సంఘం జిల్లా అధ్యక్షులు నాగోశ శంకర్, బీసి రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వైరగాడే మారుతి, ఏఐటీయూసి జిల్లా అధ్యక్షులు దివాకర్, తదితరులు పాల్గొన్నారు.